# పల్లెల నుంచి కదిలిన గులాబీదండు



ధరూర్ : నాగర్‌దొడ్డి నుంచి బైకుర్యాలీతో వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

ధరూరు, నవంబర్ 6 : గ్రామాల నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు గులాబీ జెండాలతో భారీగా తరలివెళ్లారు. ప్రజాఆశీర్వాదసభకు గులాబీ జెండాలను రెపరరెపలాడిస్తూ నాగర్‌దొడ్డి, నెట్టెంపాడు గ్రామాల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో భారీఎత్తున గులాబీ శ్రేణులు బైకు ర్యాలీగా తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు భారీగా కార్యకర్తలతో తరలివెళ్లారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు తరలివెళ్లారు.

**కదిలిన గులాబీదళం..**

మల్దకల్, నవంబర్ 6 : ప్రగతి ప్రదాత సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ దండు కార్యకర్తలతో పాటు మహిళలు సభకు తరలివెళ్లారు. మండలంలోని బిజ్వారం గ్రామంలో ఎంపీపీ రాజారెడ్డి, మాజీ ఎంపీపీ సత్యారెడ్డి ఆధ్వర్యంలో, మేకలసోంపల్లిలో జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో, మద్దెలబండలో వైస్‌ఎంపీపీ పెద్దవీరన్న వివిధ మండలాల నుచి సభకు బయలుదేరారు.

**కేటీదొడ్డి నుంచి..**

కేటీదొడ్డి, నవంబర్ 6 : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు మండలంలోని గ్రామాల ప్రజలు భారీ ఎత్తున వెళ్లారు. తమ కోసం ఎన్నో పథకాలు పెట్టి మాకు అండగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ కోసం ఈ రోజు అన్ని పనులు మానుకుని వెళ్తున్నామని రైతులు చెబుతున్నారు. సీఎం కేసీఆర్ లేకుండా మా పరిస్థితి కర్ణాటక రాష్ట్రం కంటే దరిద్రంగా ఉండేదని తెలిపారు. సుమారు 3వేల వాహనాలతో వెళ్లినట్లు నాయకులు తెలిపారు.



ధరూర్ నుంచి సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



మల్దకల్ నుంచి జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో..



కేటీదొడ్డి మండలం నుంచి ఆటోలో వెళ్తున్న కార్యకర్తలు



కేటీదొడ్డి నుంచి కేసీఆర్ సభకు వెళ్తున్న ప్రజలు

# సభ సక్సెస్.. గులాబీ నేతల్లో జోష్

- *అంచనాకు మించి జనం హాజరు*
- *కేసీఆర్ ప్రసంగం కోసం నాలుగున్నర గంటలైనా కదలని జనం*
- *బీఆర్‌ఎస్ కే ఓటు అంటూ నినాదాలు*
- *తెలంగాణ పాటలకు చిందులేసిన ప్రజలు*
- *గులాబీ దండుతో కిక్కిరిసిన గద్వాల రహదారి*
- *ప్రతి పక్షాల గుండెల్లో గుబులు*

గద్వాల, నవంబర్ 6 : ప్రజాఆశీర్వాద సభ సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభ సక్సెస్ కావడంతో గద్వాల నియోజకవర్గ గులాబీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. గద్వాల పట్టణంతో పాటు ఐదు మండలాల నుంచి ప్రజలు కార్యకర్తలు నేతలు తండోపతండాలుగా సభాస్థలికి తరలిరావడంతో గద్వాల రోడ్లన్నీ కిక్కిరిసి పోయాయి. కిలోమీటర్‌పైనా ప్రజలురోడ్డు వెంబడి నడుస్తూ స్థభాస్థలికి చేరుకున్నారు. సభ ముగిసిన అనంతరం రోడ్లన్నీ ప్రజలతో నిండిపోయాయి. గద్వాల గులాబీ నేతలు ఆశించిన దానికంటే ప్రజలు స్వచ్ఛందగా అధికంగా సంఖ్యలో తరలిరావడంతో నాయకులు, కార్యకర్తల్లో ఫుల్‌జోష్ నిండుకుంది. సీఎం కేసీఆర్ పేద ప్రజలకు ఎటువంటి హామీలతో పాటు పేద ప్రజల బతుకుకు భరోసా కల్పించే మాటలు చెబుతాడనే ఆశతో పల్లెలు, మండలాలు, తండాల నుంచి సభకు తండోప తండాలుగా వచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హెలికాప్టర్‌కు సాం కేతిక లోపం తలెత్తడంతో 1గంటకు ప్రారంభం కావాల్సిన సభ నాలుగున్నర గంటలకు ప్రారంభమైనా సభకు వచ్చిన ప్రజలు అక్కడ నుంచి కట్టు కదల కుండా కేసీఆర్ ప్రసంగం విన్న తర్వాతే బయటకు వెళ్లారు. బీఆర్‌ఎస్, కేసీఆర్, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పై అభిమానంతో అలానే కూర్చుండి పోయారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో ప్రజలు బీఆర్‌ఎస్‌కే మా ఓటు అంటూ నినాదాలు చేయడంతో సభ మారు మోగిపోయింది. మిట్టపల్లి సురేందర్ కళాకారుల బృందం పాడిన పాటలకు కార్యకర్తలు ఫుల్ జోష్‌తో చిందులు వేశారు. గద్వాల నలువైపుల ఎటు చూసిన జనసందోహం. కృష్ణమోహన్ రెడ్డిపై ఉన్న అభిమానంతో ఆయన ఆశించిన దానికంటే ఎక్కువ జనసందోహం కనబడడంతో గద్వాలలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమనే భావన కలిగింది. సభకు మొత్తం 50వేల మంది హాజరవుతారని కుర్చీలు వేశారు కుర్చీలు నిండిపోగా సభ చుటు పక్కల,రోడ్లపై ప్రజలు నిలబడి కేసీఆర్ ప్రసంగం విన్నారు.



సభకు హాజరైన జన సందోహం

**ప్రతి పక్షాల గుండెల్లో గుబులు..**

సభ సక్సెస్‌తో బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు ఫుల్‌జోష్‌గా ఉండడంతో సభకు వచ్చిన జనాన్ని చూసి ప్రతిపక్షాల గుండెల్లో గుబులు పుట్టుకుంది. 20వేలకు మించి జనం రారు బీఆర్‌ఎస్ పని పోయిందని ప్రచారం చేసిన కాంగ్రెస్,బీజేపీ నేతలకు దిమ్మతిరిగేలా సుమారు 60వేల పైన జనం సభకు రావడంతో వారికి ఏమి చేయాలో తోచడం లేదు. సభకు వచ్చిన ప్రజలను చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయి. దీంతో గద్వాల నియోజకవర్గంలో పార్టీకి మరింత బలం పెరిగింది. సభను చూసి బెంబేలు ఎత్తిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రోడ్డుషో పెట్టుకున్నారు. సభకు వచ్చిన జనాన్ని చూసి తమ నాయకులు, నేతలు ప్రజలు తమ పార్టీని వదిలి బీఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపుతారనే భయంతో రేవంత్ రోడ్డు షో పెట్టి నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. కాలరెగిరేసిన కాంగ్రెస్ నాయకులు సభ సక్సెస్‌తో వారికి ఓటమి భయం పట్టుకున్నట్లు తెలుస్తుంది. ఏదీ ఏమైనా సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఇక బీఆర్‌ఎస్ గెలుపు సునాయసమే అని సభకు వచ్చిన ప్రజలు అనుకుంటున్నారు.ఈ సందర్భంగా సభను సక్సస్ చేసిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## ఈవీఎంలపై పూర్తి అవగాహన ఉండాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల టౌన్, నవంబర్ 6 : సాధారణ ఎన్నికల పోలింగ్ రోజు వినియోగించే ఈవీఎంలపై పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పీవో, ఏపీవో, ఓపీవోల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా శిక్షకులచే నివృత్తి చేసుకోవాలన్నారు. విధులపై అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలు స్పష్టంగా తెలుసుకోవాలని చెప్పారు. ప్రతిఒక్కరూ ఫారం12ను పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

కేటీదొడ్డి, నవంబర్ 6 : మండలంలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, వై.కృష్ణమోహన్‌రెడ్డి, మురళీమోహన్‌గౌడ్, వెంకటేశ్ నాయుడు, ఇంద్రారెడ్డి, శివనాయుడు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. **Cont. 7799955358, 7799955357**

NT-MBNR

**WANTED**

★Wanted experienced teacher to teach **Science** subject for classes **VI** and **VII.** English medium background is must. **Universal Central School,** Mettugadda, Mahabubnagar. **9010133022.**

NT-MBNR

**WANTED**

★**రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA.** శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

**NT-320535**

**PLOT FOR SALE**

★**కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్** ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

**NT-310400**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**

★ I, **PRASAD RAO,** S/o **SRIGIRI SUBASH RAO,** R/o: 12-51, Near Old SBH, Utkoor, Narayanpet - 509311, Telangana, Changed my name as **SRIGIRI PRASAD RAO**

TT-MBNR

**CHANGE OF NAME**

★ I, **SUBASH RAO,** S/o **CHANDAPPA,** R/o: 12-51, Near Old SBH, Utkoor, Narayanpet - 509311, Telangana, Changed my name as **SRIGIRI SUBASH RAO**

TT-MBNR

**CHANGE OF NAME**

★ I, **PALADI CHANDRA SEKHAR,** S/o **PALADI VENKATAIAH,** Passport No: **R5959859** R/o : 10-86/4, Vigneshwar Colony, Marlu, Mahabub Nagar - 509001, Changed My Name As **PALADI CHANDRA SHEKAR**

TT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
*For Advertisement Enquiry*
*Please Contact...*
9182777641
9182777654
9182777794